మీ బిడ్డగా ఆశీర్వదిస్తే.. సేవకుడిగా పనిచేస్తా

- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- వడ్డెర కుల అభివృద్ధి సంక్షేమానికి కృషి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- ఘనంగా వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ, నవంబర్ 21 : నియోజకవర్గ ప్రజలు మీ బిడ్డగా తనను ఆశీర్వదిస్తే.. సేవకుడిగా పని చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐదేండ్లుగా ప్రజలకు చెప్పిన హామీలన్నీ నెరవేర్చానన్నారు. కారు గుర్తుకు వేసిన ఓటు కోదాడలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో ఇళ్లు లేని వారు ఉండకూడదనేది సీఎం కేసీఆర్ లక్ష్యమని, నియోజకవర్గంలో సైతం ఇళ్లు లేని వారు ఉండకూడదని తన ఆకాంక్షగా పేర్కొన్నారు. గత మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ సర్కారు పాలనలో మహిళా సంఘాల అభివృద్ధి జరిగిందన్నారు. పనిచేసే ప్రభుత్వానికి సబ్బండ వర్గాలు అండగా నిలవాలని కోరారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. వడ్డెర కుల అభివృద్ధి, సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం కుల పెద్దలందరూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. టీడీపీ నాయకులు చింతల కొండల్, చల్లా వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో 200మంది కార్యకర్తలు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వడ్డెర సంఘం అధ్యక్షుడు బత్తుల ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మేళనంలో పార్టీ పట్టణాధ్యక్షులు చందు నాగేశ్వర్‌రావు, పట్టణ మైనార్టీ నాయకులు నయీమ్, కౌన్సిలర్లు వంటిపులి రమాశ్రీనివాస్, చింతల నాగేశ్వర్‌రావు, కుల సంఘం పెద్దలు, చింతల లింగయ్య, పల్లపు పుల్లయ్య, ఆలకుంట్ల నర్సింహ, రాపాణి శ్రీను, వేముల వెంకన్న, తురక పిచ్చయ్య పాల్గొన్నారు.

హాజరైన వడ్డెర కులస్తులు

మంత్రి కేటీఆర్ రోడ్డుషోను విజయవంతం చేయాలి

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం 12గంటలకు పట్టణంలో మంత్రి కేటీఆర్ చేపట్టనున్న రోడ్డు షోను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పార్టీ శ్రేణులకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ, అనుబంధ సంఘాల శ్రేణులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. రోడ్ షోలో మంత్రి కేటీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మద్దతు తెలుపుతూ టీపీయూఎస్ విడుదల చేసిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు
- టీపీయూఎస్ రూపొందించిన కరపత్రాల ఆవిష్కరణ

కోదాడ, నవంబర్ 21: రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలుపుతోనే అది సాధ్యమని ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ రవీందర్ రావు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం(టీపీయూఎస్) ఆధ్వర్యంలో బొల్లంను గెలిపించాలని ఆకాంక్షిస్తూ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల సంఘం బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వటం హర్షణీయమని అన్నారు. కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రైవేట్ ఉద్యోగులకు భద్రత కల్పించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ కరోనా కష్టకాలంలోనూ పేదలకు నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థిక, వైద్య సేవలందించిన వ్యక్తి బొల్లం మల్లయ్య యాదవ్ అని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని ఆయన అభ్యర్థించారు. మల్లయ్యయాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఉద్యోగులకు ఎమ్మెల్సీ సూచించారు. ఆ సంఘ అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రైవేట్ ఉద్యోగులను కలిసి బీఆర్ఎస్‌కు ఓటేయాలని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుంకర అజయ్‌కుమార్, నర్సిరెడ్డి, సురేష్, మాధవరావు, రఫీ, శ్రీనివాస రావు, తుపాకుల భాస్కర్, విజయ్, వెంకటచారి, రాయపూడి వెంకట నారాయణ పాల్గొన్నారు.

ఊరూరా బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నడిగూడెం మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునగాల : మాధవరంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ రూరల్, నవంబర్ 21 : మండలంలోని చిమిర్యాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామంలో నాగదేవత పుట్టవద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గడిపూడి శ్రీకాంత్, పెండ్యాల విష్ణువర్ధన్‌రావు, పుల్లూరి బాబు, బారి మోహన్‌రావు, పుల్లూరి సుధాకర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బాలకృష్ణ, కలకొండ గురుప్రసాద్, గొడపూడి నాగేశ్వర్‌రావు, తీగల వెంకట్రావ్, గుర్రి వెంకటి, దొడ్లెల గోపి, పుల్లూరి బాబు, బారి మోహన్‌రావు, పుల్లూరి సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని పరిధిలోని మాధవరం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎలక వెంకట్‌రెడ్డి, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు ఎలక కవిత, సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మీశ్యాం సుందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దార వెంకన్న, సైదా, అరవింద్ పాల్గొన్నారు.

మోతె : మండలంలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డులో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండే మల్లయ్యయాదవ్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మద్ది మధుసూదన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

నడిగూడెం : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బడేటి చంద్రయ్య, బోనగిరి ఉపేందర్, మేకల గంగరాజు, సతీశ్, దున్నా సుధాకర్, బొల్లం శ్రీను, బుడే, జలీల్, శివకృష్ణ, మేకల వీరబాబు, మేకల వీరేశం, రఫీ, రవి, ధనయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి నమూనా బ్యాలెట్‌తో మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడలో మల్లన్న గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి శ్రీను, ప్రసాద్, జానకిరాములు, జానిమియా, అల్సకాని జనార్దన్, బెల్లంకొండ నాగయ్య, సైదులు పాల్గొన్నారు.

చిలుకూరు : బేతవోలులో ప్రచారం చేసున్న నాయకులు

మోతె : రాఘవాపురం ఎక్స్ రోడ్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామన్న్న గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భోజ+వసతి: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638